కేసీఆర్‌ను కలిసిన మండల ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కలవడానికి నాలుగు రోజులుగా ప్రజాప్రతినిధులు, కళాకారులు పెద్ద ఎత్తున తరలారు. గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో గల తన నివాసం జన సందోహంతో నిండిపోయింది. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు, మేధావులు, కవులు, కళాకారులు, మహిళలు, యువకులు కేసీఆర్‌ను కలిశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చినవారు తమ అభిమాన నేతను కలిసి కరచాలనం చేశారు. కేసీఆర్‌తో పొటోలు దిగారు. అభిమాన నేతతో సెల్ఫీలు తీసుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు ప్రజలతో కేసీఆర్ మాట్లాడారు. ఓపికతో పేరు పేరునా పలకరించారు. తాము కెసిఆర్ ను ఇంకా సీఎం గానే భావిస్తున్నట్టు వారి మనసులో కెసిఆర్.. రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమనేత గా, రాష్ట్ర ముఖ్యమంత్రి గానే ముద్ర వున్నట్టు భావోద్వేగంతో ప్రకటించారు. తెలంగాణ సాయి తిరుమల తిరుపతి దేవస్థానం చిత్రపటాన్ని తన అభిమాన అధినేతకు బహూకరించారు. కార్యక్రమంలో మర్కుక్ మండల ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

నవతెలంగాణ

నడుస్తున్న తెలుగు దినపత్రిక

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 08 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ఖాజిపల్లిలో అక్రమ కట్టడాల కూల్చివేత

కబ్జారాయుళ్లకు ఆర్ఐ జయప్రకాష్ హెచ్చరిక



నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ ప్రాంతమైన ఖాజిపల్లిలో గురువారం 181 సర్వేనెంబర్ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన నాలుగు ఇండ్లు, 20 వరకు బేస్మెంట్ లను జేసీబీలతో కూల్చివేసినట్లు జిన్నారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూములు అక్రమంగా కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాజిపల్లిలో అక్రమ కట్టడాలను పూర్తిగా కూల్చి వేసినట్లు తెలిపారు.

సీడీఆర్ హస్తంలో..

ఆరోగ్య శాఖ





- ఉమ్మడి జిల్లాకు వైద్య ఆరోగ్య శాఖ
- మంత్రిగా దామోదర్ రాజనర్సింహ ప్రమాణస్వీకారం
- గతంలో హరీశ్‌రావుకు ఇదే శాఖ బాధ్యతలు
- రాష్ట్రంలో కీలకంగా మారిన వైద్య, ఆరోగ్య శాఖ
- 30 మెడికల్ కళాశాలలు, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు
- గ్రామీణ ప్రాంతాల్లో మెరగవ్వని వైద్య సేవలు
- మెదక్, సంగారెడ్డిలో మెడికల్ కళాశాల భవనాల నిర్మాణం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో దామోదర్ రాజనర్సింహకు ఒక్కరికే చోటు లభించింది. ఉమ్మడి రాష్ట్రంలోనే డిప్యూటీ సీఎంగా, ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా పని చేసిన దామోదర్ రాజనర్సింహకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో వైద్య, ఆరోగ్య శాఖ కేటాయించారు. రాష్ట్రంలో కీలకంగా మారిన వైద్య, ఆరోగ్య శాఖను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా వైద్య రంగాన్ని మరింత విస్తరించి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందుకే సీనియర్ రాజనర్సింహకు ఆ శాఖను అప్పజెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన హరీశ్‌రావు గతంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేశారు. హరీశ్‌రావు నేతృత్వంలోనే ఎక్కువ మెడిక్ కళాశాలలు వచ్చాయి. జిల్లా, డివిజన్ కేంద్రాల్లో ఆసుపత్రులు ఆధునీకరించబడ్డాయి. అందుకే మరింత పటిష్టంగా వైద్య, ఆరోగ్య శాఖను నడిపేందుకు అనుభవజ్ఞులైన దామోదర్ రాజనర్సింహకు అప్పజెప్పనట్లు చెబుతున్నారు.

రాజనర్సింహకు ఆరోగ్య శాఖ

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి అందోల్ ఎమ్మెల్యేగా గెలిచిన దామోర్ రాజనర్సింహ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. అందోల్ నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన దామోదర్ రాజనర్సింహ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా పని చేశారు. వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా ఉన్న దామోదర్ 2011లో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పని చేయడమే కాకుండా ఏఐసీసీ శాశ్వత సభ్యులుగా కూడా నియమించబడ్డారు. ఎంతో సీనియర్ అయిన దామోదర్ రాజనర్సింహకు డిప్యూటీ సీఎం పదవి వస్తుందని అనుకున్నారు. సామాజికవర్గ సమీకరణలో భాగంగా ఖమ్మం జిల్లా మధిర నుంచి గెలిచిన భట్టి విక్రమార్క కూడా అదే సామాజిక వర్గం కావడంతో ఆయన్ను డిప్యూటీ సీఎంగా చేశారు. దీంతో దామోదర్ రాజనర్సింహకు కీలకమైన పదవి దూరమైంది. అందుకే ఆయనకు కీలకమైన వైద్య ఆరోగ్య శాఖను కేటాయించారు.

హరీశ్‌రావు ముద్ర చెదిరేనా?

రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ అంటే మాజీ మంత్రి హరీశ్‌రావు గుర్తుకొస్తారు. వైద్య, ఆరోగ్య శాఖలో వచ్చిన సంస్కరణలు, అభివృద్ధి, కొత్త పథకాలేవైనా సరే వాటిల్లో హరీశ్‌రావు ముద్ర కనిపిస్తది. పట్టుపట్టి కేంద్రం సహకరించకపోయినా ప్రతి జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు చేశారు. రాష్ట్రంలో 30 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్ని హరీశ్‌రావు నేతృత్వంలోనే ఏర్పాటు చేశారు. మెడికల్, నర్సింగ్ కళాశాల్ని కూడా ఏర్పాటు చేశారు. ఇటీవల మంజూరైన మెడికల్ కళాశాల్లో ఈ ఏడాది నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. వాటికి సొంత భవనాలు కూడా నిర్మించాలి. అంతకు ముందు మంజూరై అడ్మిషన్లు నడుస్తున్న కొన్ని కళాశాలకు కూడా భవనాల నిర్మాణం పనులు ప్రగతిలో ఉన్నాయి. అదే విధంగా జిల్లా కేంద్రాల్లో ఆసుపత్రుల్ని ఆధునీకరించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రాల పేరిట అద్భుతమైన ఆసుపత్రుల్ని తీర్చిదిద్దారు. నియోజకవర్గ కేంద్రాల్లోని ఆసుపత్రుల్ని అభివృద్ధి చేయడం, అదనపు పడకలు పెంచారు. జిల్లా కేంద్ర, ఏరియా, కమ్యూనిటీ ఆసుపత్రుల్ని అభివృద్ధి చేయడంతో పాటు అత్యాధునిక వైద్య పరికరాల్ని సమకూర్చారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేశారు. ప్రయివేట్ ప్రాక్టీస్ చేయకుండా కొత్త నిబంధనలతో డాక్టర్లను నియమించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల సేవల్ని పెంచారు. ఉమ్మడి జిల్లాకు చెందిన హరీశ్‌రావు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా సక్సెస్‌ఫుల్ మంత్రిగా పేరు తెచ్చుకున్నారు. అదే మాదిరి దామోదర్ రాజనర్సింహ కూడా వైద్య, ఆరోగ్య శాఖను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఇప్పటికే అభివృద్ధి పర్చిన ఆసుపత్రుల్ని సక్రమంగా నిర్వహించడం, మెరుగైన సేవలు అందించడం ప్రధానంగా చేయాల్సి ఉంది.

గ్రామీణ వైద్య సేవలు మెరుగవ్వాలి

రాష్ట్రంలో గ్రామీణ వైద్య సేవల్ని మరింత మెరుగుపర్చాల్సి ఉంది. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా నియమించబడిన దామోదర్ రాజనర్సింహ గ్రామీణ వైద్యంపై దృష్టి పెట్టాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు పేరుకే ఆసుపత్రులుగా ఉన్నాయి. బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలను మరింత అభివృద్ధి పర్చి, ఆధునీకరించాలి. స్థానికంగానే మెరుగైన వైద్యం అందేలా తీర్చిదిద్దాలి. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలి. ఇప్పటికే కొనసాగుతున్న మెడికల్, నర్సింగ్ కళాశాల భవనాలు, ఆసుపత్రుల భవనాలకు సరిపడా నిధుల్ని కేటాయించి వాటిని సకాలంలో పూర్తి చేయాలి. మెదక్ మెడికల్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు. బడ్జెట్ కూడా మంజూరైంది. దానికి నిధులు విడుదల చేసి సకాలంలో పూర్తి చేసి మెడికల్ విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి. సంగారెడ్డిలో మెడికల్, నర్సింగ్ కళాశాల భవనాల పనులు కూడా నడుస్తున్నాయి. వాటికి కూడా నిధుల కొరత రాకుండా చూసి సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి. వైద్య, ఆరోగ్య శాఖలో దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక ముద్ర పడేలా బాధ్యతలు నిర్వహిస్తారనే ఆశలో ఉమ్మడి జిల్లా ప్రజలున్నారు.

ఎస్‌జీఎఫ్ అండర్ 17 జాతీయ కరాటే క్రీడలకు శివం ఎంపిక



నవ తెలంగాణ - సిద్దిపేట

నల్లగొండ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎస్జిఎఫ్ కరాటే రాష్ట్రస్థాయి అండర్ 17 విభాగంలో సిద్దిపేటకు చెందిన శివం జాతీయ స్థాయికి ఎంపికయ్యారని జెకెఏ కరాటే మాస్టర్ భాగ్యరాజ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జెకె ఏ కరాటే శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందాడని, జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. నల్లగొండ డిఇఓ బిక్షపతి శివంకు గోల్డ్ మెడల్ అందజేశారని తెలిపారు. శివంను స్టేట్ చీఫ్ కరాటే ఎక్సమినర్ రాపోల్ సుదర్శన్ ఫోన్ ద్వారా అభినందిచారని తెలిపారు.

రేవంతన్న కోసం 101 కొబ్బరికాయలు కొట్టి గుడిలో పూజలు



నవ తెలంగాణ - సిద్దిపేట

అహర్నిశలు శ్రమించి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా అధికారం చేపడుతున్న అనుముల రేవంత్‌రెడ్డి కారణజన్ముడని తెలంగాణ ప్రగతి వేదిక కన్వీనర్ అమ్మన రాంచద్రా రెడ్డి అన్నారు. గురువారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రగతి వేదిక ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేటలోని వేంకటేశ్వర దేవాలయంలో పూజలు చేశారు. ముఖ్యమంత్రి అవుతున్న సందర్భంగా 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు అమ్మన భాస్కరెడ్డి, పెద్దపైడి రవీందర్ రెడ్డి, అమ్మన శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, గోపిరెడ్డి, రామోజి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన గాజె యాదగిరి(70) కొన్ని రోజులుగా అనారోగ్యతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను సర్పంచ్ అశోక్‌తో కలిసి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఉపసర్పంచ్ స్వామి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గ్యారా మల్లేశం, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు

సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ ముఖ్యమంత్రిగా అనుమల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ఆయన చిత్రాన్ని చిత్రించి గురువారం ఆవిష్కరించారు ప్రముఖ చిత్రకారులు రుస్తుం. కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత






నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి సర్పంచ్ తిర్మల్‌రెడ్డి ఆధర్వంలో ఆ గ్రామానికి చెందిన పంది సత్యాలక్ష్మి కీశే యాదగిరి దంపతుల కూతురు సుచిత్ర పెళ్లికి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, ఉప్పసర్పంచ్ పద్మ నర్సింలు, వార్డు సభ్యులు క్రాంతి కుమార్, చెక్కలి మలేష్, రాజయ్య, మగ్గి కిషన్ తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పంది సత్యాలక్ష్మి కీశే యాదగిరి దంపతుల కూతురు సుచిత్ర వివహానికి బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ పుస్తె మట్టెలను గురువారం అందజేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, చెక్కల రాములు, చెక్కల నర్సింలు ,పాములపర్తి కరుణాకర్ గాంధాల రాములు, మహేష్, తదితరులున్నారు.


హ్యాట్రిక్ ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ జిన్నారం

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పటాన్చెరువు నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన గూడెం మహిపాల్ రెడ్డిని జిన్నారం గ్రామపంచాయతీ పెద్దమ్మ గూడెం బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రత్యేకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న శ్రీనివాస్ యాదవ్, నాయకులు దుబ్బాక మహేష్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, యాదయ్య యాదవ్, మహేష్ యాదవ్ ,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్‌కు అభినందనలు



నవతెలంగాణ వట్ పల్లి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి అభినందనలు తెలిపారు. వటపల్లి చౌరస్తాలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.20 వేల సాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన అందే శ్రీనివాస్, కమలమ్మల కూతురు సోనీ వివాహానికి గ్రామ సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ గురువారం రూ.20 వేల ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ - మెదక్

18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సాధారణ ఎన్నికలు 2023, ఎన్నికల అనంతరం ఈసిఐ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల, ఎన్నికల సరళి, స్క్రూటీని, ఓటింగ్, ఫలితాల సరళి వివరాలను ఈసిఐకి కలెక్టర్ తెలియజేశారు. అనంతరం మెదక్, నర్సాపూర్, ఆర్డిఓలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6 ద్వారా నమోదు చేసుకున్న వారి ఓటును బీఎల్ఓలు, సూపర్ వైజర్ల ద్వారా ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఆబ్సెంట్ ఓటర్లు, చిరునామా మార్పు చేసుకునే ఓటర్లు, డెత్ ఓటర్ల వివరాలు(ఏఎస్డి) నమోదు చేయాలని సూచించారు. డబుల్ ఓటర్ల నమోదులు తీసివేయాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 2024 జనవరి 6న ముసాయిదా జాబితా ప్రకటన, 2024 ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇండెక్స్ కార్డ్‌ను సరైన నమూనాలో తయారు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగిస్తూ ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూత్ లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల వారీగా ఫామ్ 6ను త్వరితగతిన ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని బిఎల్ఓలు, సూపర్వైజర్లకు ఆదేశించాలన్నారు. త్వరలో స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరునమోదు పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగురాలికి మొదటి ఉద్యోగం ఇవ్వడంపై హర్షం

- కొత్తగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు
- వికలాంగుల సంక్షేమం కోసం మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలి
- ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

'వికలాంగురాలికి మొదటి ఉద్యోగం ఇవ్వడం హర్షణీయం. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు. వికలాంగుల సంక్షేమం కోసం మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలి' అని ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య అన్నారు. గురువారం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.బసవరాజ్, టి.గోపాల్, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ సాయమ్మతో కలిసి అడివయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రజలు, వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం పట్ల ఇప్పటివరకు పరిపాలించిన ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదన్నారు. ఆసరా పెన్షన్లు మాత్రమే ఇచ్చి విద్య, ఉపాధి వంటి మౌలిక అంశాలను వికలాంగులకు దూరం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల సంక్షేమం కోసం ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెన్షన్ రూ.6 వేలకు పెంచుతామనే హామీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలన్నారు. వికలాంగులపై జరుగుతున్న అవమానాలు, అన్యాయాలు, వివక్షతను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేసే విధంగా కొత్తగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలలో భాగంగా మరుగుజ్జు వికలాంగురాలు రజినికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగం ఇస్తామని ఇచ్చిన హామీలో భాగంగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి ఉద్యోగం రజనీకి అందిస్తూ సంతకం చేయడంపై హర్షం ప్రకటించారు. రాబోయే కాలంలో కూడా వికలాంగుల సంక్షేమం కోసం ఇదే విధమైన కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం హర్షణీయం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామం నుంచి ఎల్ బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం నీ కి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామం నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సిలివేరి అంజా గౌడ్ అందోల్ నర్సింలు కొత్తపల్లి ఎల్ల గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాల్లో గెలుపొంది ఈరోజు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం హర్షణీయం అని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం తో కాంగ్రెస్ శ్రేణులు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, అమరుల ఆకాంక్ష బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరగలేదని.. దీంతో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు నిలబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి బహుమతిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతనిస్తూ ఎల్లవేళలా వారికి అండగా నిలుస్తుందని... అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా రేవంత్ రెడ్డి పాలన సాగిస్తారని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంద నర్సింలు బుచ్చిరెడ్డి రామచంద్రం పాల రాములు గౌడ్ రామచంద్ర రెడ్డి బోయినీ. బిక్షపతి పాల్గొన్నారు.

సీఎం ప్రమాణస్వీకారానికి తరలిన సర్పంచ్



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎ.రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో ప్రమాణస్వీకారోత్సవానికి పాములపర్తి సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, మర్కుక్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ నేతృత్వంలో తరలి వెళ్లారు. అంతకుముందు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలేష్ గౌడ్, ఉప్పసర్పంచ్ పద్మ నర్సిలు,వార్డు సభ్యులు క్రాంతికుమార్ , లక్ష్మయ్య, వెంకటేష్‌గౌడ్, చంద్రం గౌడ్, లక్ష్మణ్, కొండల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

గొట్టిముక్కుల శివారులో చిరుతపులి సంచారం

- చిరుతపులి దాడిలో లేకదూడ మృతి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఎఫ్ఆర్ఓ వికాస్



నవతెలంగాణ పెద్ద శంకరంపేట

పెద్దశంకరంపేట మండలం గొట్టిముక్కుల శివారులో చిరుతపులి సంచరిస్తుండడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. గొట్టిముక్కుల గ్రామానికి చెందిన తోట యాదయ్య తన పంట పొలంలో పశువులను కట్టేశారు. బుధవారం అర్ధరాత్రి చిరుతపులి లేగదూడపై దాడి చేయడంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వెంటనే పెద్ద శంకరంపేట అటవీశాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్, ఇతర అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ప్రదేశంలో చిరుత పాదముద్రలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు అటవీ ప్రాంతంలో ఎవరూ తిరగవద్దన్నారు. గ్రామంలో చాటింపు వేయించాలని సర్పంచ్‌కు ఎఫ్ ఆర్ వో వికాస్ సూచించారు. సాయంత్రం రాత్రి వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటవీశాఖ సెక్షన్ అధికారి నర్సింలు బీట్ అధికారి ప్రవీణ్, సర్పంచ్ ఉదయశ్రీ సూర్యప్రకాష్, రైతులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శుక్రవారం | 08 డిసెంబర్ 2023 | www.navatelangana.com

కేతకిని సందర్శించిన హైకోర్ట్ జడ్జి



నవతెలంగాణ-ఝరాసంగం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర ఆల యాన్ని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎస్ కె.పాటిల్ కుటుంబ సమేతంగా గురువారం సందర్శించారు. ముందు గా ఆలయ ప్రధాన అర్చకులు మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుం భంతో వారికి ఘన స్వాగతం పలికారు. అమృ తగుండంలో పాదాచరణ చేసి గర్భ గుడిలోని పార్వతీ సమేత కేతకి సంగమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

కార్యకర్త సోదరి వివాహ వేడుకలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

హొతీ (బి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు మహేష్ సోదరి వివాహం గురు వారం జరిగింది. ఈ వివాహ వేడుకలో ఎమ్మెల్యే మాణిక్యరావు, టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్‌లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు నారాయణ, సీనియర్ నాయకులు భూమయ్య, మిథున్ రాజ్, ఇజ్రాయెల్ బాబీ,సర్పంచ్ పర్వేజ్, పర్వేజ్, షమీ, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి కిందపడడంతో కానిస్టేబుల్ మృతి



నవతెలంగాణ-వట్‌పల్లి

బైకు అదుపుతప్పి కిందపడడంతో తీవ్ర గాయాలై కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ ఘటన వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాదీరాబాద్ శివారులో బుధవారం సాయంత్రం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాదీరాబాద్ గ్రామానికి చెందిన లక్ష్మణ్(45) జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పోలీస్ కానిస్టేబుల్‌గా స్పెషల్ పార్టీలో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే బుధవారం సాయంత్రం డ్యూటీ అయిపోగానే ఖాదీరాబాద్ గ్రామంలో ఉన్న తన తల్లిని చూడడానికి బైక్‌పై బయల్దేరాడు. ఈ క్రమంలో ఖాదీరాబాద్ గ్రామ శివారుకు రాగానే బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో స్పృహత తప్పిపోయాడు. ఆ సమయంలో మరువెల్లి నుంచి ఖాదీరాబాద్ వైపు వెళ్తున్న కొందరు ఆయన్ను గమనించి జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. మృతునికి భార్య నీలా, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

ఆరోగ్య శాఖ మంత్రిగా దామోదర

- ఎల్బీ స్టేడియంలో గురువారం ప్రమాణస్వీకారం
- 4 సార్లు ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా సేవలందించిన అనుభవం
- రాష్ట్ర ఏర్పాటు సమయంలో డిప్యూటీ సీఎం హోదాలో కీలకంగా వ్యహరించిన రాజనర్సింహ



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహకు మంత్రివర్గంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖను కేటాయించారు. ఈ మేరకు గురువారం ఎల్బీ స్టేడియంలో ఆరోగ్యశాఖ మంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేశారు. కాగా 1989లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అంచలంచెలుగా ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిగా కూడా పని చేశారు.

దామోదర తల్లిదండ్రులు..

1958 డిసెంబరు 5న దివంగత మంత్రి రాజనర్సింహ, జానాబాయి దంపతులకు రెండో కుమారుడిగా దామోదర రాజనర్సింహ జన్మించాడు. ఆయన భార్య పద్మిని, కూతురు త్రిష. హైదరాబాద్‌లో సివిల్ ఇంజనీర్ పూర్తి చేసిన ఆయన.. 1989లో తండ్రి మరణా నంతరం రాజకీయాల్లోకి వచ్చారు. తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో డిప్యూటీ సీఎం హోదాలో సోనియా గాంధీతో రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించి అధిష్టానాన్ని ఒప్పించిన ఘనత దామోదర్‌కే దక్కుతుంది.

నాల్గోసారి ఎమ్మెల్యేగా..

1989లో తండ్రి అకాల మరణంతో దామోదర్ రాజనర్సింహ రాజకీయాల్లోకి వచ్చారు. 1989లో జరిగిన అందోల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొంది తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1994లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004, 2009లో ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ఆర్ మంత్రివర్గంలో ప్రాథమిక విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. సీఎం రోశయ్య, సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నత విద్యాశాఖ, ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 2023న జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానిత సభ్యుడిగా నియమితులయ్యారు.



చింతా ప్రభాకర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించిన చింతా ప్రభాకర్‌ను సంగారెడ్డి పట్టణం, కంది మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. కాగా ఈ విజయం మరింత బాధ్యత పెంచిందని చింతా ప్రభాకర్ తెలిపారు. ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆయిల్ పామ్ సాగుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి కీర్తి కృష్ణ ఆధ్వర్యంలో అందోల్ మండలం చింతకుంట గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ తోటలను ఒక్కసారి నాటుకుంటే 25 నుంచి 30 ఏండ్ల వరకు దిగుబడిని పొందవచ్చు అన్నారు. 9 మీటర్లు * 9 మీటర్ల దూరంలో నాటుకుంటే ఎకరానికి 57 మొక్కలు వస్తాయన్నారు. నాలుగో ఏడాది నుంచి పంట దిగుబడి వస్తుందని.. 8 ఏండ్ల వరకు సరాసరి ఎకరానికి 12 టన్నులు చొప్పున దిగుబడి వస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో గోద్రెజ్ ఆగ్రోవేట్ అనే కంపెనీ ఆయిల్ పామ్ నూనె తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం దగ్గర అనుమతిని పొందిందన్నారు. ఈ కంపెనీ వారే రైతుల దగ్గర నుంచి నేరుగా తీసుకుంటారన్నారు. ఆయిల్ పామ్ తోటలు వేసుకోవడానికి ప్రభుత్వం మూడు విభాగాల్లో రాయితీని కల్పిస్తున్నదన్నారు. మొక్కలకు సంబంధించి ఒక మొక్కకు రూ.40 వరకు రైతుపై భారం పడుతుందని.. రూ.20 మొక్క ఖర్చు, రూ.20 రహదారి ఖర్చు అవుతుందన్నారు. అంతర పంటకి, ఆయిల్ పామ్ యాజమాన్యానికి కలిపి ఎకరానికి రూ.4200 రాయితీగా నాలుగేండ్ల వరకు రైతులకు అందిస్తారన్నారు. బిందు సేద్యం పరికరాలను రైతులకు రాయితీపై అందిస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ, బీసీలో అందరికీ, ఓసిలో ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు 90శాతం రాయితీ, ఓసీలో ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉన్న రైతులకు 80శాతం రాయితీ అందుతుందన్నారు. రైతులందరికీ బిందు సేద్య పరికరాలపై జిఎస్టి పన్ను పడుతుందన్నారు. ఆయిల్ పామ్ తోటలు వేసుకోవడానికి చవుడు భూములు, నీరు బాగా నిలబడే భూములు మినహా మిగిలిన అన్ని రకాల భూములు అనుకూలమైనవి అని తెలిపారు. నీటి సదుపాయం తప్పనిసరిగా ఉండాలన్నారు. కాబట్టి రైతులు ఆయిల్ పామ్ సాగు చేసి దీర్ఘకాలిక లాభాలు పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండల వ్యవసాయ అధికారి విజయరత్న వ్యవసాయ విస్తరణ అధికారి అనిత, సర్పంచ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



నవతెలంగాణ-జిన్నారం

రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన జిన్నారంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరిపారు. భారీ స్థాయిలో బాణాసంచా పేల్చి సీఎం రేవంత్ జిందాబాద్, కాటా శ్రీనివాస్ గౌడ్ జిందాబాద్, కాంగ్రెస్ జిందాబాద్, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే జిందాబాద్ అంటూ నినాదాలు నృత్యాలు చేస్తూ సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా సదాశివపేట మండలం ఇశ్రితబాద్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని చింతా ప్రభాకర్ గురువారం సందర్శించారు. ముందుగా ఆయనకు సర్పంచ్ కోదూరి రాములు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయన్ను శాలువాలతో, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చింతా ప్రభాకర్ ఎమ్మెల్యేగా గెలిస్తే.. ఆయన పేరు మీద అన్నదాన కార్యక్రమం చేస్తానని మొక్కుకున్నానని, అందులో భాగంగానే నేడు ఆలయంలో చింతా ప్రభాకర్ పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఇశ్రితాబాద్ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, ఉప సర్పంచ్ మోసిన్, ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబు మియా, బీఆర్ఎస్ గ్రామ నాయకులు రసూల్, ఆశయ్య, నర్సింలు, మోబిన్, రాజు, ఇమ్రాన్, మహబూబ్, నవాబ్ గణేష్, ఫజల్, అఫ్రోచ్, ఫాజిల్ ,కిష్టయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్‌కాలనీలో నూతనంగా పునర్నిర్మించిన శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమాలతో పాటు ధ్వజస్తంభం, సుబ్రహ్మణ్యస్వామి, నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో నూతన ఆలయాల నిర్మాణాలు కొనసాగిస్తున్నామన్నారు. అనంతరం పటాన్ చెరు మండలం బచ్చుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, సర్పంచ్ సుమతి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





మొక్కు తీర్చుకున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కంది

సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గెలుపొందడంతో.. కందికి చెందిన మధు సుధన్‌రావు (పంతులు) స్థానిక నాయకులతో కలసి గురువారం మండల కేంద్రంలోని పాండురంగ స్వామి ఆలయంలో 101 కొబ్బరకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం బుజ్జి పంతులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు రవి కుమార్, వార్డు మెంబర్లు జంగయ్య, మహేందర్, ఆనంద్ రావు, బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ రెడ్డి, కరీం తదితరులు పాల్గొన్నారు.



జోగిపేటలో శ్రీకృష్ణ గోషాల ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట

పట్టణంలోని శ్రీకృష్ణ గోషాల కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ ఫంక్షన్ హాల్ సమీపంలో గోషాలను ఏర్పాటు చేశారు. గోశాల వ్యవస్థాపకులు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో గోశాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం గోశాలలో హెూమాలు, పూజలు, శ్రీ గోపాలకృష్ణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సుభాష్ రాజమణి, రాజు స్వప్న, పాండు మాధవి దంపతులు పూజలు చేశారు. సుమారు 100కు పైగా గోవులు ఉండే లా నిర్మాణం పనులు చేశారు. ఈ కార్యక్రమంలో పురం లక్ష్మణ్, బేలూరి రవి, సింగారపు రాము, విజయ్, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆకుల రాంబాబు, కౌన్సిలర్ రేఖా ప్రవీణ్, రామాగౌడ్, వెంకటేశం, నాగభూషణం, కారుణేశ్వర్, ఆంజనేయులు, రవీందర్‌గౌడ్, పత్తి వీరేశం, మహేష్ యాదవ్, నాగరాజు తదితరులు పాలగున్నారు.



అంబరాన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-అమీన్‌పూర్

రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం.. అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబురాలు చేసుకున్నారు. తదనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ర్యాలీతో తరలివెళ్లారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరులో స్వల్ప తేడాతో కాటా శ్రీనివాస్ గౌడ్ ఓటమి చెందినప్పటికీ.. ఆరు గ్యారంటీ పథకాలను ప్రతీ ఒక్క లబ్ధిదారుడికి అందేలా కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మున్నా, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శులు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, నాయకులు సుధాకర్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, చుక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

మెరుగైన వైద్యసేవలు అందించాలని నిర్వాహకులకు సూచన..

నవతెలంగాణ-సంగారెడ్డి


సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో వినోద్ మల్టీసూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. కాగా ఆయన్ను ఆసుపత్రి యాజమాన్యం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. బైపాస్‌లో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. సంగారెడ్డి పరిసరాల ప్రాంతాల ప్రజలు ఈ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వినోద్,బీ ఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ విష్ణువర్ధన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో.. నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-జహీరాబాద్

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ జహీరాబాద్ వారి సౌజన్యంతో జహీరాబాద్ డిగ్రీ కళాశాలలో నేడు(శుక్రవారం) రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అస్లం ఫారుకి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాసుపత్రిలోని నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో కళాశాల, జహీరాబాద్‌లోని యువకులు, పౌరులు రక్తదానం చేయనున్నారు. రక్తదాన దాతలకు బ్లడ్ గ్రూప్, బ్లడ్ టెస్ట్ చేసి సర్టిఫికెట్ కూడా ఇవ్వనున్నారు.

మాదాపూర్‌లో గీతం సిటీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ సిటీ కార్యాలయాన్ని మాదాపూర్ సిలికాన్ వ్యాలీలోని జైహింద్ గాంధీ రోడ్డులో గల టీపీ హౌస్‌లో అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు లాంచనంగా ప్రారంభించారు. ఏటికేడాది పలు వినూత్న కోర్సులను ప్రారంభిస్తున్న గీతమ్ ఆయా సమాచారం జంట నగర వాసులకు సులువుగా అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యాలయాన్ని మాదాపూర్‌లో ప్రారంభించినట్టు ప్రో వీసీ చెప్పారు. గీతం ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ మరింత చేరువగా, పారదర్శకంగా, కేంద్రీకృతంగా, సులువుగా అందు బాటులో ఉండేలా ఈ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా అత్యుత్తను విద్యను బోధిస్తూ గీతం దినదినాభివృద్ధి చెందుతోందని ప్రొఫెసర్ డీ.ఎస్.రావు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉపకరించే ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాలు, నిబద్ధతతో కూడిన తగిన విద్యార్హత గల అధ్యాపకులు, అత్యుత్తమ బోధన-శిక్షణలను గీతం అందిస్తోందన్నారు. హైదరాబాద్ అడ్మిషన్ల అధిపతి డాక్టర్ కె.శివకుమార్, హెచ్‌ఆర్ డిప్యూటీ డైరెక్టర్ శిరీషా జెట్టి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పుల్కల్

మండల అధ్యక్షురాలు చైతన్య విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన నేడు(శుక్రవారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ జయశ్రీ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు, సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని దిగ్విజయం చేయాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
S.O.P.No. 13 of 2023

Between:-
Smt. M. Mercy Varoodhini ...Petitioner
AND
Joshua Samuel and others ...Respondents

NOTICE

To
To whomsoever it may concern ...Respondents

Whereas, the petitioner filed the above petition for grant of Succession Certificate in favour of the petitioner empowering her to receive death benefits of Late Sunil George S/o Late George Samuel. The said case is now stands posted on 14-12-2023 for appearance of anyone who has objection for granting Succession Certificate in favour of the petitioner.

If any person or persons have any objections or claims in the above case are directed to appear in person or through counsel on 14-12-2023 before the Hon'ble Senior Civil Judge at Sangareddy at 10.30 a.m., or else the above case shall be decided on merits as per law.

(By order of the Court)
(P. NARSIMLU)
Advocate, Sangareddy

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURT :: AT HYDERABAD
O.S.No. 899 of 2018

Between:-
Durga Enterprises ......Plaintiff
AND
Sangameshwara Agencies ......Defendant

To
Sangameshwara Agencies,
Rep.by its Proprietor,
10-81, Near Andhra Bank,
Main Road, Zaheerabad-502220 ......Defendant

NOTICE

That the above named plaintiff herein filed the above suit against you for recovery of money and the case is posted to 14-12-2023. Therefore you are hereby called upon to appear before the Hon'ble court above mentioned on **14-12-2023 at 10.30 AM** either in person or through counsel. otherwise the above matter will be heard and decided as per law.

**\\ (By order of the Hon'ble Court) **
M.A.Krishna Rao
Advocate
Shop No.20, Sri Dattasai Complex,
RTC X Roads, Hyderabad.

పేదింటి ఆడపిల్ల పెళ్లికి పుస్తెమట్టెల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో నాగరాజు, శోభల దంపతుల కూతురు రుచిత వివాహానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును విషయాన్ని తెలియజేయగా, వెంటనే స్పందించి పుస్తెమట్టెలను పంపించారన్నారు. మండలంలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఎంఎస్ఎస్ఓ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ టౌన్ ఇన్‌చార్జి జాల శ్రీకాంత్ బజార్, శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, రమేష్, రవి, స్వామి, కనకరాజు, దావీదు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పట్టణ విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మెదక్ పట్టణానికి చెందిన విద్యార్థి వెండి పతకం కైవసం చేసుకున్నాడు. నల్గొండలో ఈ నెల 6, 7 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, నల్గొండ, మెదక్, అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్ ప్రాంతాల నుంచి సుమారుగా 400 వందల మంది విద్యార్థినులు పాల్గొన్నట్లు రెంజుకి షాటోకాన్ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. అండర్ 17 విభాగంలో మెదక్ పట్టణ చెందిన అబ్దుల్లా వెండి పథకం సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని తల్లిదండ్రులతో పాటు మెదక్ పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ దినాకర్, విద్యసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం రాజీనామా



నవతెలంగాణ-ములుగు

వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో సహా పాలకవర్గం తమ రాజీనామా పత్రాన్ని మార్కెట్ కమిటీ సిబ్బందికి అందజేశారు. గురువారం ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్ రెడ్డితో సహా పాలకవర్గం రాజీనామా పత్రాన్ని మార్కెట్ కమిటీ సిబ్బందికి అందజేశారు. శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిపాలైనందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, డైరెక్టర్లు బబ్బూరి రాందాస్ గౌడ్, ప్రవీణ్ చారి, నిమ్మకాయల గణేష్, ఏనుగు బాపురెడ్డి, తిరుపతి నాయక్, బాలయ్య, మహాలక్ష్మి, కృష్ణమూర్తి, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, కుమార్ యాదవ్, రామకృష్ణారెడ్డి, బాలమణిలు రాజీనామా పత్రాన్ని అందజేశారు

వధువుకు పుస్తెమట్టెలు అందజేత



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ద్యావర యాదవ కూతురు సరిత వివాహానికి గురువారం కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలను అందజేశారు. పాలకేంద్రం అధ్యక్షులు కొక్కుల రమేష్ చేతులమీదుగా వధువుకు పుస్తెమట్టెలు, రూ.2,016 నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్క్ డైరీని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కరుణాకర్‌రెడ్డి, డైరెక్టర్ పాలెం శ్రీనివాస్, కార్యదర్శి ఎల్లం, ప్రసాద్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావును కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ఎమ్మెల్యేగా వరుసగా ఏడవ సారి విజయం సాధించిన తర్వాత మొదటిసారిగా సిద్దిపేట పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ అరవిందు, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన దేవి రవీందర్



నవతెలంగాణ-కొండపాక

గజ్వేల్ నియోజకవర్గం కుక్కునూరుపల్లి మండల ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు నూతన కుకునూరుపల్లి మండలం ఏర్పాటు చేయడం ద్వారా పరిపాలనను దగ్గర చేసినందుకుగాను మండల ప్రజల పక్షాన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మనకు మంచి రోజులు వస్తాయని, అందరూ ధైర్యంగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని కేసీఆర్ సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత



దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలని సూచించారు. అక్బర్ పేట భూంపల్లి మండలం మోతె గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్తిక దీపోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అభయాంజనేయ స్వామి దశమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి పురోహితులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తాను గెలిచిన తర్వాత మొదటగా ఆంజనేయస్వామి దశమ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఆలయ అభివృద్ధికి కృషి చేశానని, మళ్లీ తన వంతు సహాయ సహకారాలు ఆలయానికి ఉంటాయన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సర్పంచ్ శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, కైలాసం, భీమసేన, ఎల్లారెడ్డి, నరసింహారెడ్డి గ్రామస్తులు రాజేశ్వర్ ఆలయ నిర్వహకులు పలువురు పాల్గొన్నారు.

నిర్మించారు .. వదిలేశారు

- ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఏర్పాటు కాని కమిటీ
- నిర్వహణ లేక మూలన పడ్డ మార్కెట్
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా త్వరగా కమిటీ ఏర్పాటయ్యేనా

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గత ఏడు సంవత్సరాల క్రితం నిర్మించిన వ్యవసాయ మార్కెట్‌కు కమిటీ ఏర్పాటు కాక పోవడంతో నిర్వహణ పూర్తిగా మూలన పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణంపై ఉన్న శ్రద్ధ కమిటీ ఏర్పాటుపై చూపకపోవడంతో మార్కెట్ కమిటీ పూర్తిగా నిర్వాహణకు నోచుకోని పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాల పునర్విభజన జరిగింది. దాంతో నియోజకవర్గంలోని వంటి మామిడి మార్కెట్ కమిటీ నుంచి తూప్రాన్‌ను విభజించింది. గతంలో వంటిమామిడి వ్యవసాయ మార్కెట్‌లో తూప్రాన్ మనోహరాబాద్ మండలాలకు ప్రాతినిధ్యం ఉండేది. అందులోనే తూప్రాన్ మండలానికి ఏఎంసి వైస్ చైర్మన్‌తో పాటు ఇరు మండలాలకు కమిటీ డైరెక్టర్లను కూడా కేటాయించారు. కాగా గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న వంటి మామిడి మార్కెట్ నుంచి తూప్రాన్, మనోహరాబాద్ మండలాలను విడదీసి రెండు మండలాలకు కలిపి తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ మార్కెట్‌ను నిర్మాణానికి 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి సుమారు 3.53 కోట్ల మార్కెటింగ్ శాఖ నిధులతో గత 2017 జూలై 21న నిర్మాణానికి భూమి పూజ చేశారు. కాగా నిర్మాణం ఆరేళ్ళపాటు కొనసాగినప్పటికి ఎట్టకేలకు నిర్మాణం పూర్తి కావడంతో ఈ సంవత్సరం జనవరి 9న అప్పటి ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ చేతుల మీదుగా ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్‌ను ప్రారంభించి సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకు కూడా మార్కెట్‌కు ఎలాంటి కమిటీని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోలేకపోయింది. దాంతో నిర్మాణం పూర్తి అయినప్పటికి కమిటీ ఏర్పాటు లేక మార్కెట్ భవన నిర్వహణ లేకుండా పోయింది. అటు వంటిమామిడి కమిటీ నుంచి ప్రాతినిధ్యం ఉన్నప్పటికి విడిపోయినా ఇప్పటి వరకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. కేవలం నిర్వహణ మార్కెట్ కమిటీకే ఉండడంతో నిర్వహణ చూసుకోవాల్సి వస్తుంది. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో తూప్రా న్, మనోహరాబాద్ మండలాల ను కలిపి మార్కెట్‌ను నిర్మించినప్పటికి కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో ఆశావాహులు కమిటీ కోసం ఎదురు చూస్తున్నారు. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తూప్రాన్ వ్యవసాయ మార్కెట్‌పై శ్రద్ధ తీసుకుని కమిటీని ఏర్పాటు చేసి వ్యవసాయ మార్కెట్‌కు కమిటీని ఏర్పాటు చేసి నిర్వహణను చూడాలని కొందరు ఆశావాహులు కోరుతున్నారు.



ఎమ్మెల్యే హోదాలో మెదక్‌కు నేడు రోహిత్ రాక

- క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు
- హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-మెదక్

మైనంపల్లి రోహిత్ రావు ఎమ్మెల్యే హోదాలో తొలిసారి శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రానికి అధికారికంగా రానున్నారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తన తల్లిదండ్రులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దంపతులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నట్లు క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఇప్పటికే మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ఉన్న గులాబీ రంగులను తొలగించి తెలుపు రంగులను వేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఉదయం 8:16 గంటలకు మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రవేశ సందర్భంగా గోపూజ, గణపతి పూజ, స్వస్తి వాచనము, వాస్తుమండల, నవగ్రహ, దిక్పాలక పూజలు, శ్రీ లలితా త్రిపుర సుందరీ మాతకు పంచామృతాభిషేకము, కుంకుమార్చన, పుష్పార్చనలు చేస్తారు. ఆ తరువాత స్థాపిత దేవతా హవనములు, బలిప్రదానము, పూర్ణాహుతి, మహాదాశీర్వచనము నిర్వహిస్తారు. అనంతరం ముస్లీం, క్రిస్టియన్ మత పెద్దలచే ప్రార్థనల తరువాత మధ్యాహ్నం 2:30 వరకు భోజనాలు చేసి, అధికారులతో సమీక్ష నిర్వహించి, సాయంత్రం 6 గంటల వరకు కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలని కోరారు.



కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు





నవతెలంగాణ-చిలిపిచేడ్

రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో గురువారం చిలిపిచేడ్ మండల కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. డీజేలు పెట్టుకుని రేవంత్ అన్న జిందాబాద్, కాంగ్రెస్ నాయకత్వం వర్థిల్లాలి, ప్రజలకు సేవ చేయాలి, నిరంతరం ప్రజాసేవకు రేవంత్ అన్న అంకితం అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధి రేవంతన్నతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పాండరి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు అసలైన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారుతి, కే వెంకటాపూర్ ముత్యాల మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జాల శ్రీకాంత్, బజారు శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, రాజేశం, అజయ్, రాజయ్య, బాగా గౌడ్, రవీందర్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకున్నారన్నారు. అందుకు సచివాలయం సాక్షిగా కాంగ్రెస్ ఏఐసిసి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను తూచా తప్పకుండా నెరవేర్చేందుకు తొలి సంతకం వాటిపైనే పెట్టడం జరిగిందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల గృహ నిర్మాణానికి అందజేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపెడుతుందన్నారు. అనునిత్యం ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వ పరిపాలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, దండు రాములు, మైసయ్య, దశరథ, వెంకటేష్, పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారోత్సవానికి తరలిన నాయకులు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు విలేకరులతో మాట్లాడుతూ స్వరాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాలకు సమ న్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 6 గ్యారంటీలపై మొదటి సంతకం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దుబ్బాకలో కాంగ్రెస్ శాసనసభ్యుడు లేకపోయినా మండలంలోని అన్ని వర్గాల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పార్టీ కార్యకర్తలు ఎక్కడికి అక్కడ ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, ఆది వేణుగోపాల్, శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్



నవతెలంగాణ-తొగుట

కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ప్రజా తీర్పును గౌరవించి తన పదవికి రాజీనామా చేసి ఆదర్శ నాయకుడు, ఎలాంటి లాంఛనాలు లేకుండా సాదాసీదాగా ఇంటికి వెళ్లిన గొప్ప నేత కేసీఆర్ అన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి, రణం శ్రీనివాస్ గౌడ్, నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ-సిద్దిపేట

ఆరు గ్యారంటీలపై ప్రజల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకర మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, సిద్దిపేట పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆత్తు ఇమామ్‌లు నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా పార్టీ

- మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ - సిద్దిపేట

నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను పార్టీ కాపడుకుంటుందని, వారి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. చిన్నకోడూర్ మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన మెట్ల పర్శరాములు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన పొన్నాల మల్లేశం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పొన్నాల మల్లేశం టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందారు. పార్టీ ఇన్సూరెన్స్ రూ.2 లక్షలు మంజూరైంది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు



నవతెలంగాణ-మద్దూరు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మద్దూరు, దూల్మిట్ట, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ భారీగా కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పదేళ్ల తర్వాత అధికారాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రజలు తిరగబడి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

75 ఏళ్ల హుస్నాబాద్ కల సాకారం

- మంత్రి ప్రభాకర్ అన్నతో నెరవేరిన వేళ..
- పోరుబిడ్డ పొన్నమన్న మంత్రిగా ప్రమాణ స్వీకారం
- ఇక హుస్నా'బాధ'లు తీరేనా..
- సంతోషంలో నియోజకవర్గ ప్రజలు
- అన్నరాక కోసం ఎదురుచూపులు





నవతెలంగాణ-అక్కన్నపేట

పొన్నం ప్రభాకర్‌గౌడ్ 1967 మే 8న సత్తయ్య, మల్లమ్మ దంపతులకు కరీంనగర్‌లో జన్మించారు. ప్రభాకర్ గౌడ్ 2000 ఏప్రిల్ 21న మంజులను పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు పృథ్వి, ప్రణవ్. పొన్నం ప్రభాకర్ మూడు నెలల క్రితమే హుస్నాబాద్ ప్రాంతంపై దృష్టి పెట్టి, ఇక్కడికి రాజకీయ అరంగేట్రం చేశారు. అనతి కాలంలోనే హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొంది భారీ మెజారిటీతో గెలుపొందారు. చివరికి మంత్రి పదవిని చేపట్టి 75 సంవత్సరాల హుస్నాబాద్ ప్రజల కలను నెరవేర్చారని స్థానికులు పేర్కొంటున్నారు.

ఉద్యమాల ఊపిరి, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి పోరాటాల పులి కేక.. బహుజన వర్గాల బంధువు పొన్నం ప్రభాకర్ అన్న. హుస్నాబాద్ గడ్డపై అడుగుపెట్టి, ఎమ్మెల్యేగా మెజారిటీతో గెలుపొందిన అనతి కాలంలోనే మంత్రిగా ప్రమాణం శ్రీకారం చేశారు పొన్నం ప్రభాకర్ గౌడ్. ఆయన రాజకీయ ప్రస్థానంలోని కొన్ని వివరాలు..

రాజకీయ ప్రస్థానం

1987-1988 మధ్యకాలంలో ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకునే రోజుల్లో విద్యార్థి నాయకుడిగా, యూనియన్ అధ్యక్షుడిగా పని చేశారు పొన్నం ప్రభాకర్‌గౌడ్. 1987-1989 మధ్యకాలంలో ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. 1987-1988 మధ్యకాలంలో కరీంనగర్ జిల్లా కళాశాలల కన్వీనర్‌గా పనిచేశారు. 1989-1991 మధ్యకాలంలో ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర కార్యదర్శి పదవి, 1992-1998 మధ్యకాలంలో ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్ష పదవి చేపట్టారు. 1999-2002 మధ్యకాలంలో ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2002-2003 మధ్యకాలంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 2002-2004 మధ్యకాలంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ సమన్వయకర్తగా పని చేశారు. 2004-2009 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్, కాంగ్రెస్ ఎంపీల కన్వీనర్‌గా పని చేశారు. 2009లో లోక్ సభకు పోటీచేసే వరకు డి.సి.ఎం.ఎస్. అధ్యక్షుడుగా, మార్క్‌ఫెడ్ విదేశాంగ ఛైర్మన్‌గా సేలందించారు. భారత జాతీయ కాంగ్రెస్ తరపున 2009లో 15వ లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం ఎంపీగా ఎన్నికయ్యారు. 2018 సెప్టెంబరులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకమయ్యారు. తెలంగాణ ప్రాంతం నుంచి 15వ లోక్‌సభలో అతి పిన్న వయసులో పార్లమెంటు సభ్యుడిగా మంచి గుర్తింపు సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నా బాద్ నియోజకవర్గం నుంచి 19,344మెజారిటీతో గెలుపొందారు. పొన్నం ప్రభా కర్‌కు బీసీ సామాజిక వర్గం నుంచి బీసీ సంక్షేమ మంత్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం అవకాశం కల్పించడంతో గురువారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.



సిద్దిపేట నుంచి ఒక్కడే

సీఎం కేసీఆర్ సొంత జిల్లా సిద్దిపేటలో ఒకే ఒక్కడు పొన్నం ప్రభాకర్ సంచలనం సృష్టించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్‌పై 19,344 ఓట్ల మెజారిటీతో విజయాన్ని సాధించారు.

విజయానికి కారణాలు

సీఎం సొంత జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గం ఉంది. అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయింది. హుస్నాబాద్ సెంటిమెంట్ అని చెప్పుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రజలందరినీ 10 సంవత్సరాలుగా మోసం చేశారు. అభివృద్ధిలో హుస్నాబాద్‌ను వెనుకపడేశారు. దీంతో విసుగు చెందిన ప్రజలు ముకుమ్మడిగా పొన్నం ప్రభాకర్‌కు గెలిపించారు.

ముందున్న సవాళ్లు

- గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు పూర్తి చేయడం
- గౌరవెల్లి ప్రాజెక్టు నుండి ఎల్లమ్మ చెరువుకు లింకు కలపడం
- తోటపల్లి రిజర్వాయర్ వరద కాలువ ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాల రైతాంగానికి నీరు అందించడం
- కొత్తపల్లి నుండి వయా హుస్నాబాద్ నుండి జనగాం జిల్లా కేంద్రం వరకు రహదారి
- హుస్నాబాద్ లో 100 పడకల ఆసుపత్రి. ప్రతి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి
- మినీ ఐటీడీఏ, ఆటోనగర్ ఏర్పాటు
- హుస్నాబాద్ లో సబ్ కోర్టు ఏర్పాటు
- శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిలు, కాలువలు, చెరువులు, రోడ్ల నిర్మాణాలు
- హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, సర్వాయి పాపన్న గుట్ట, మహాసముద్రం గండి, రాయికల్ జలపాతం, శనిగరం ప్రాజెక్టు పర్యాటక కేంద్రాలుగా ఏర్పాటు చేయడం
- హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం, పొట్లపల్లి రాజేశ్వర దేవాలయం, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం, ముత్తారం త్రికుటేశ్వర ఆలయం, సుందరగిరి వెంకటేశ్వర ఆలయం, సింగరాయ జాతర, వంటి ఆలయాల అభివృద్ధి
- గ్రామపంచాయతీలుగా మారిన కొత్త తండాల్లో మౌలిక వసతులు

బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ప్రమాణస్వీకారం



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ మంత్రిగా మంత్రివర్గంలో చోటు దక్కింది. గురు వారం ఎల్‌బీ స్టేడియంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఘనంగా ఎంపీ సంతోష్‌రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామంలో గల గోదాముల ఆవరణలో ఎంపీ జోగినిపల్లి సంతోష్‌రావు జన్మదిన సందర్భంగా కళ్లెపు నవీన్‌రావు, చెప్యాల రాజేశ్వరరావు (రాజు రావు) మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండ శ్రీకాంత్ ,స్వామి, హమాలి కార్మికులు తదితరులున్నారు.

ఆయా శాఖల పనితీరుపై సమీక్ష



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశంలో ఎంపీపీ నిర్మల ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షా నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ చంద్రకళ,ఎంపీడీఓ దమ్మని రాము, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు హాజరయ్యారు.

హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయికి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గుమ్మడి రాజు వెంకన్న తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 7న ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14 బాలుర, బాలికల పోటీలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆదర్శ పాఠశాలకు చెందిన ఏ.ప్రత్యూష, పి.మాన్విత, ఎండి సమీరొద్దీన్ ఈ నెల 8, 9, 10 తేదీలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో మంచిర్యాల జిల్లాలో ఉమ్మడి మెదక్ జట్టు తరుపున ఆడుతారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనపరిచి జాతీయస్థాయిలో ఎంపిక కావాలని కోరారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దామెర ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డుపైనే వరి కల్లం

- ట్రాక్టర్‌తో రోడ్డుపైనే వరి తొక్కిస్తున్నా పట్టించుకోని అధికారులు
- గ్రామస్తులు ప్రశ్నిస్తే ఎదురు తిరుగుతున్న రైతులు





నవతెలంగాణ-ములుగు

వరి కోతలు వచ్చాయంటే వరి ధాన్యం ఆరబెట్టుకోవడానికి తునికి బొల్లారం గ్రామ రైతులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ అనువుగా మారింది. వరి మిషన్‌తో కోసిన తరువాత వడ్లను ఆర్ అండ్ ఆర్ కాలనీ రోడ్లపై ఆరబోస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. వడ్లు ఆరబోయడమే కాకుండా రోడ్డుపైనే వరి కల్లంగా మార్చి ట్రాక్టర్‌తో తొక్కిస్తున్నారు. రోడ్డుపై ట్రాక్టర్‌తో వరిని తొక్కించడంతో వాహనాదారులకు, ప్రజలకు ఇబ్బందిగా మారినా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వరిపంట తొక్కిచ్చుకోవడానికి వెసులుబాటు ఉన్నా దాన్ని సద్వినియోగం చేసుకోవడం లేదు. వరిపంటను రోడ్డుపై ఇలా ఎందుకు తొక్కిస్తున్నారని అడిగితే 'ఇవి మా భూములు. మీరు ఎక్కడి నుంచో ఎక్కడికి బతకడానికి వచ్చారు' అని తునికి బొల్లారం గ్రామస్తులు అంటున్నారని కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల బాధితులు పేర్కొంటున్నారు. కొండపోచమ్మ సాగర్ కోసం 4,600 ఎకరాలు వదిలిపెట్టి భూములు లేక ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలో ఉంటున్నారు. దగ్గర్లో ఉన్న తునికి బొల్లారం, వంటిమామిడి, చిన్న తిమ్మాపూర్ గ్రామస్తులు మాత్రం తమను చిన్న చూపు చూస్తున్నారని, హేళన చేస్తూ మాట్లాడుతున్నారని ముంపుబాధితులు వాపోతున్నారు. 'మేం అక్కడ సర్వం కోల్పోయి ఇక్కడికి వచ్చాం. మేం 4,600 ఎకరాలు త్యాగం చేస్తేనే ఈరోజు మీ భూములకు రెక్కలు వచ్చాయి. అది మర్చిపోవద్దు' అని ముంపు గ్రామాల బాధితులు అంటున్నారు. ముంపు గ్రామస్తుల ప్రజలపై చిన్నచూపు చూస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డుపై కల్లాలు చేయడానికి, వడ్లను ఆరబోయడాన్ని నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-కొండపాక

తుఫాన్ ప్రభావంతో పలు ప్రాంతాలలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన వెలకట్ట చౌరస్తా వద్ద మాట్లాడుతూ జిల్లాలో వేలాది ఎకరాలలో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయల పంటలు తడిసి ముద్ద అయ్యాయని తెలిపారు. పంటలు తడిసి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు పంటలు ధాన్యం కూరగాయలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయాలని కోరారు. దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఇంకా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతాంగానికి నూతన ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. పత్తి మిర్చికి ఎకరాకు రూ.40 వేలు, వరి ఎకరాకు రూ.25 వేలు, కూరగాయలు ఇతర అంతర్ పంటలు ఎకరాకు రూ.15వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మూడోజు కనక చారి, సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య,సిఐటియు మండల అధ్యక్షుడు బర్మ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన సీఎం రేవంత్‌రెడ్డితోనే సాధ్యం



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన సీఎం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమని కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మెట ఏసురెడ్డి, మండలాధ్యక్షుడు కొంగర రవి అన్నారు. దొరల పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన తెలంగాణ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. సీఎం ప్రమాణ స్వీకార మహెూత్సవానికి దుబ్బాక మున్సిపల్, మండల పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఆకుల భరత్,మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఉషయ్యగారి రాజిరెడ్డి,మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్తారిగల్ల మల్లేశం, దత్తం స్వామి,చెక్కపల్లి సంజీవులు, పలువురున్నారు.

హుస్నాబాద్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంపై గురువారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రిగా ప్రమణ స్వీకారం చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బంక చందు, ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, పోతుగంటి బాలయ్య, వెన్న రాజు, కొత్తకొండ పోశెట్టి, బోనగిరి రజిత, పచ్చిమట్ల రాధా, గాజుల చంద్రయ్య, కాశ వేణి సాంబరాజు, సంఘ కుమార్, సంఘ శ్రీధర్, హనుమాన్ల శ్రీకాంత్ రెడ్డి, పెంద్రాల దాము, జవహర్లాల్, బెజ్జంకి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

వేతనాలు చెల్లిస్తలేరనేది అవాస్తం



నవతెలంగాణ-మర్కుక్

లైఫ్‌స్పాన్ ఫార్మా కంపెనీ దినసరి కూలీలకు వేతనాలను 3 నెలలుగా చెల్లిస్తలేరనేది అవాస్తమని ఆ కంపెనీ జనరల్ మేనేజర్ ప్రదీప్‌చంద్ర తెలిపారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ లైఫ్‌స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సుమతి కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు జి.సుకుమార్ రెడ్డి, వారి మేనేజర్ శ్రీధర్ 2022 సంవత్సరంలో మే 1న లేబర్ ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకుందని, అప్పటి నుండి నెలనెలా కాంట్రాక్టర్ అకౌంట్‌లో డబ్బులు వేశామన్నారు. కాంట్రాక్టర్ దినసరి కూలీలను గుర్తింపు కార్డులు లేనివారిని, మైనర్, కూలీలను కంపెనీకి పనికి తీసుకురావడంతో పలుమార్లు మందలించామన్నారు. కాంట్రాక్టరు పద్ధతి మార్చుకోకపోడంతో నోటీసులు ఇచ్చామన్నారు. అతని కాంట్రాక్టును రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌ను తీసుకున్నామని తెలిపారు. గతం కంపనీలో పనిచేసిన కూలీలకు పని కల్పించాలని కొత్త కాంట్రాక్టర్‌కు సూచించామన్నారు. కంపెనీని, కూలీలను మోసం చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్న సుమతి కాంట్రాక్టర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంట్రాక్టర్ పేరు చెప్పి కూలీలలు, బయట వ్యక్తులు నిరసన వ్యక్తం చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు.

అభిమానం బారులు తీరిన వేళ



నవతెలంగాణ- సిద్దిపేట

అసెంబ్లీ ఎన్నికల అనంతరం సిద్దిపేట ఎమ్మెల్యేగా ఏడవసారి గెలిచిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు గురువారం మొదటిసారి సిద్దిపేటకు రావడంతో ఆయన అభిమానులు, అధికారులు, శ్రేయోభిలాషులు బారులుతీరి శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు అందుబాటులో ఉంటున్నాడని తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు శాలువాలు, బొకేలతో వచ్చి అండగా ఉంటామని తెలిపారు. ఏడోసారి సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. హరీశ్ రావు సిద్దిపేటకు వచ్చిన వెంటనే సిద్దిపేటలో జరుగుతున్న పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాకుండా పార్టీలో సభ్యత్వం ఉండి వివిధ కారణాల చేత మరణించిన కుటుంబాలకు పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు.

బాలయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన ఇదారి బాలయ్య కుటుంబాన్ని ఉపసర్పంచ్ గురుక పరశు రాములు గురువారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బోయిని రామస్వామి, తంగళ్ళపల్లి బైరవ చారి,వాసూరీ రాములు, దీపంపల్లి కనకయ్య, ఊస మురళి స్వామి, పాలమాకుల అరుణ్ కుమార్, రెడ్డిపల్లి శ్రీకాంత్ రెడ్డి,దీపంపల్లి నాగరాజ్, సిద్ధిరాములు గౌడ్, బిఆర్, వాసూరి నవీన్, కానుగంటి భానుచందర్, ఈదారి ప్రవీణ్, చాకలి శ్రీకాంత్, కుమ్మరి నరసింహులు,కుమ్మరి స్వామి, చాట్లపల్లి అజయ్, చిట్కుల పరశురాములు, భోయిని మహేష్, చాకలి స్వామి , కంచం భాను, ఈదారి నాగరాజు, తోడేటి రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నంగునూరు మండల నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నియోజకవరానికి ఏడవసారి ఎమ్మెల్యేగా 82,308 మెజార్టీతో గెలుపొందిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును గురువారం నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి కొమురవెల్లి మల్లన్న దేవాలయం బండారి, గొంగడితో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తోపాటు బొల్లు రవి, చింటు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.